మళ్ళీ ఇంకొకసారి టైమ్ చూసుకుంది జయ. పన్నెండు కావస్తూంది. 'ఏమిటీ మనిషి! ఎప్పుడూ నేను బయటి కొచ్చే ముందే కారుతో రెడీగా ఉండేవారు. ఈవేళ ఇంతాలస్యమైంది. ఈవేళప్పుడు ఈ బీచీ ప్రాంతమంతా ఎలా ఉంటుందో తనకీ తెలుసుకదా. ఇంకా రాలేదంటే కారణమేమయి ఉంటుందీ...' ఆలోచించుకుంటూ మనసులోని కంగారును, భయాన్ని పైకి కనబడనీయకుండా చుట్టూ చూసింది.

అది అమెరికా యాభైయవ రాష్ట్రమైన హవాహు దీవిలోని హొనలూలు నగరం. భూతల స్వర్గమని పేరు గాంచిన హొనలూలు నగరానికి ప్రపంచంలోని ధనికు లందరూ తమ వెకేషన్ గడిపేందుకో, లేక హనీమూన్ ట్రిప్పుకో వస్తుంటారు. డబ్బు విచ్చలవిడిగా వివిధ రూపాలలో ప్రవహిస్తూంటుంది. అందుకే అక్కడ దొరికేవన్నీ ఖరీదుగానే ఉంటాయి. పైగా ఇప్పుడు జయ నిలబడి ఉన్నది ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'వైకికి' బీచీ ప్రాంతం. ఎప్పుడూ టూరిస్టులతో నిండి ఉంటుంది.

దేదీప్యమానంగా వెల్గుతున్న లైట్ల కాంతులతో నిండి ఉందా ప్రదేశమంతా. విశాలమైన రోడ్లూ, పెద్ద పెద్ద పేవ్‌మెంట్లూ, వాటికి ఆనుకుని ఆకాశమంతెత్తు లేచిన పెద్ద పెద్ద భవనాలూ, వాటి మధ్యగా డిపార్ట్‌మెంటల్ స్టోర్సులూ, రెస్టారెంటులూ, మధ్య మధ్య కొబ్బరిచెట్ల సముదాయంతో నిండి, అక్కడక్కడ అందానికై అమర్చిన ఫౌంటెన్సు రంగు రంగులు విరజిమ్ముతుండగా వైకికి ఎప్పుడూ అలా హడావిడిగానే ఉంటుందనిపిస్తుంది.

అక్కడక్కడ ఉన్న బార్ షాపులు తప్ప మిగిలిన డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ అన్నీ మూసివేయబడ్డాయి. కానీ, స్టోర్సు లోపల, విండోల వద్ద లైట్లు వెల్గుతూనే ఉండటంతో చీకటి భయం లేదు అంత రాత్రి అయినప్పటికీ. పేవ్‌మెంట్స్‌మీద ఇంకా టూరిస్టులు గుంపులు గుంపులుగానూ, జంటలుగానూ తిరుగుతూనే ఉన్నారు. వారిలో రకరకాల దేశాల్నుంచి వచ్చిన వారున్నారు. జపనీయులు, చైనీయులు, నీగ్రోలు, అమెరికన్లు, హవాయియన్లు. అందరూ తాము సేవించిన పానీయపు మత్తులో తుళ్ళుతూ, నవ్వుతూ, మధ్య మధ్య ఒంటరిగా నిలబడ్డ జయని ఆగి మరీ ఆమెను పైనుంచి కిందదాకా పరిశీలించి చూసి తమలో తాము ఏదో అనుకుంటూ వెళ్తున్నారు. బహుశా ఆమె చీర కట్టూ, బొట్టూ వారికి వింతగా తోచి ఉండవచ్చు. వారినుంచి ఎటువంటి అసభ్యపు మాటలు వినాల్సివస్తుందో అని భయపడిపోతూంది జయ అప్పటికీ రాని భర్తపై కోపం తెచ్చుకుంటూ. వెనక్కి తిరిగి తాను పని చేసే స్టోరు వంక చూసింది. 'పాలినీషియన్ బజార్' దీపాల కాంతిలో మెరిసిపోతోంది. అందమైన డ్రెస్సులతో షోకేసుల్లోని బొమ్మలు నిజమైన మనుషుల్లా షాపు విండోలనుంచి చూస్తున్నాయి. అప్పటికి గంట క్రితమే తామందరూ డ్యూటీ అయి బయటికి రాగానే షట్టర్ వేసి మానేజర్ మిస్టర్ బక్ కూడా తన కార్లో వెళ్ళిపోయాడు ఒంటరిగా బయట నిలబడ్డ జయ వంక అదోలా చూస్తూ. నవ్వుకుంది జయ. పై చదువులకని భర్త ఈ దేశానికి వస్తే అతనితో పాటే తనూ, పిల్లలూ తోకల్లా వచ్చారు. తను, పిల్లలు వచ్చే ముందే ఒక చిన్న ఇల్లు వంద డాలర్లకి సిద్ధం చేసి ఉంచాడు భర్త. ఎత్తైన కొండల మీదున్న ఆ ఇంటినుంచి చూస్తే చుట్టూ ఇంకా ఎత్తైన కొండలూ, కింద పచ్చటి చెట్లూ, రంగు రంగుల పూలతో నిండిన లోయలూ... అక్కడక్కడ ఇళ్ళతో నిండిన ఆ సుందర ప్రదేశంలో తమ ఇల్లు చిన్నదైనా ఎంతో నచ్చింది జయకి. కానీ, అంత అద్దె కట్టడం కష్టమవడం చేత హౌసింగ్ బోర్డ్‌లోని ఇంటికై అప్లై చేశాడు భర్త. లో ఇన్‌కమ్ వారికి గవర్నమెంట్ సబ్సిడీతో దొరికే ఆ ఇల్లు మరొక రెండు నెలల్లో రావచ్చంటున్నారు. ఇప్పుడున్న ఇల్లు యూనివర్సిటీకి దగ్గరే. పిల్ల లప్పుడే పక్క బ్లాకులోని పిల్లల్తో జత కట్టేశారు. చుట్టూ అమెరికన్లూ, కొరియన్లూ, జపనీస్ వారూ ఎంతో స్నేహంగా ఉంటారు. తను వింతగా, బెరుగ్గా గుమ్మం బయట నిల్చుని చూస్తుంటే 'ఆర్ యూ ఫ్రమ్ ఇండియా' అంటూ మాట కలుపుతారు నవ్వుతూ. తనకి వారి వేషభాషలు వింతగా ఉంటే తను ఆరు గజాల బట్టని ఎలా మోస్తున్నదా అని వారికీ ఆశ్చర్యంగా ఉంటుంది.


భర్తకి యూనివర్సిటీ వాళ్ళిచ్చే స్కాలర్‌షిప్ చాలక తనుకూడా ఉద్యోగం చేస్తే మంచిదని నిశ్చయించుకున్నా రిద్దరూ. పిల్లల్ని యూనివర్సిటీకి దగ్గరలోనే ఉన్న పబ్లిక్ స్కూలులో వేశారు. తన కీ వర్క్ పర్మిట్ నెల లోపలే వచ్చేసింది. ఇక ఏం ఉద్యోగం చేయాలి? తన బి.ఎ. చదువుకి ఏం ఉద్యోగం వస్తుం దిక్కడ! బాంకుల్లో, స్కూళ్ళలో అంటే వాటికి వేరే కోర్సులు చదివితే గానీ, అవి దొరకవు. కానీ, తమ కిప్పుడు డబ్బు అవసరం. అంతేకాక ముందు లోకల్స్‌కి ప్రిఫరెన్స్ ఉంటుంది. ఇక తన లాంటివారికి ఈజీగా దొరికేది డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో సేల్స్ గర్ల్ ఉద్యోగాలే. తను ముందు సిగ్గు పడింది సేల్స్ గర్ల్ అనగానే. కానీ, విజయ వెంకట్రామన్ లా చదివి కూడా అదేదో స్టోర్స్‌లో సేల్స్ గర్ల్‌గా చేస్తున్నదని తెలిశాక సమాధానపడింది. ఏ ఉద్యోగమైతేనేం? ప్రస్తుతం డబ్బవసరం. తనూ, తన భర్తా అలా అలా వైకికి ప్రాంతమంతా తిరుగుతుండగా ఈ 'పాలినీషియన్ బజార్' కనపడింది.ఎందుకో ఇందులో ట్రై చేద్దామనిపించి జయ లోపలికి వెళ్ళి మేనేజర్ని అడిగింది. ఆమె కట్టూ, బొట్టూ చూస్తూనే 'ఫ్రమ్ ఇండియా?' అని అడుగుతూనే అప్లికేషన్ ఫారం ఇచ్చి మర్నాటినుంచి చేరమన్నాడు. మధ్యాహ్నం రెండు గంటలనుంచీ రాత్రి పదిన్నర దాకా (అంటే స్టోర్సు మూసిందాకా) ఉండాలి. ఓ



# మనీషి

- ఎ. లక్ష్మీగిరిధర్






అరగంట డిన్నర్ బ్రేక్. రాత్రిపూట అంత సేపు ఉండాలంటే భయపడింది తను. కానీ, భర్తే ధైర్యం చెప్పాడు తను కారు తీసుకుని వది నిమిషాలు ముందుగానే వచ్చి ఉంటానని. కానీ, తన కెందుకో ఇక్కడ బాగా లేదు. విసుగ్గా ఉం దిక్కడ కాంపిటీషన్ చూస్తుంటే. చేరి వదిహేను రోజులు కాలేదు. కానీ, ఎందుకో నచ్చుటం లేదు.

'హూమ్ యూ ఆర్ వెయిటింగ్ ఫర్? కమ్ విత్ మి,బేబి.' ఆలోచనలలోంచి ఉలిక్కిపడి తలెత్తి చూ °సింది జయ. ఎదురుగా ఇద్దరు అమెరికన్లు నిలబడి మత్తుగా నవ్వుతూ చూస్తున్నారు జయ వంక ఆశగా...ఎంత సేపట్నించీ వాళ్ళు తన నిలా ఒంటరిగా నిలబడడం గమనిస్తున్నారో...! చటుక్కున ముఖం తిప్పుకుని రోడ్డుమీదికి దృష్టి సారించి, అనాలోచితంగానే అటు పోతున్న టాక్సీని పిలిచి, టాక్సీ ఎక్కుతూ టైమ్ చూ °సింది మళ్ళీ. ఒంటిగంట దాటి ఇరవై నిముషాలైంది!

"ఎ ¯స్,మేడమ్! విచ్ వే ఉయ్ హేవ్ టు గో?" అనడిగాడు టాక్సీ అతను.

అంతే! అదిరిపడింది జయ. అవును!! ఎటు వెళ్ళాలి? తనిల్లు ఎక్కడని చెప్పాలి? ఈ వదిహేను రోజుల్నుంచీ భర్తే వచ్చి తన నిక్కడ దింపి తిరిగి తీసుకు వెళ్తూంటే దార్లో ఉన్న ఎవెన్యూలనీ, పేర్లనీ చూస్తూ నోరు తిరక్క నవ్వుతున్నదే తప్ప సరిగా బుర్రకి పట్టించుకోలేదు ఏవో కొంత గుర్తులు పెట్టుకుందే తప్ప...ఈ రోడ్డుకి ఎడమవేపో ఏమో ఏదో కెనాల్ ఉన్నట్టు గుర్తు... దాని పక్కగా పోవాలి...కానీ, ఎందాకా...?ఇక్కడి రోడ్ల పేర్లన్నీ లోకల్ హవాయి రాజుల పేర్లు... అసలు నోరే తిరగదు.

కంగారుగా నడుచుకుంటూ ఇలా చెప్పిం దతనితో-"ఐ రియల్లీ డోంట్ నో ది నేమ్స్ ఆఫ్ దీజ్ స్ట్రీట్స్...ఐ నోన్లీ నో ఇట్స్ నియర్ టు ది యూనివర్సిటీ కాంప ¯స."

అతనొకమారు జయని ఎగా దిగా చూశాడు. భయపడింది జయ. 'ఇలా ఒంటరిగా అర్ధరాత్రి దేశంకాని దేశంలో, ముక్కూ మొహం ఎరుగని పరాయి దేశస్థునితో టాక్సీలో ఎక్కడం మంచి పనేనా? తన నిప్పు డతడు ఎక్కడికేనా తీసుకెళ్ళి, ఏ అఘాయిత్యమైనా చేస్తే దిక్కెవరు? ఎంత పొరపాటు చే °సింది తను,ఇలా అనాలోచితంగా టాక్సీని పిలిచి, ఒంటరిగా ఆ రోడ్లపై నుంచోలేక? ఆ తాగుబోతుల బారినుంచి తప్పించుకోవాలనుకున్న తను ఇంకొక కబంధ హస్తాల్లో పడబోతున్నదా?! హే భగవాన్! నన్ను రక్షించు.' వణకిపోయింది జయ. మెల్లిగా గొంతు పెకలించుకుని అన్నది:

"రోజూ మా హజ్బెండ్ వస్తారు నన్ను పికప్ చేసుకోవడానికి. ఈవే ళెందుకో రాలేదు. మాస్టోర్సు మూ °స మూ డు గంటలైనా కానీ...నా కీ ప్రదేశాలు కొత్త- అందువల్ల రోడ్ల పేర్లవీ సరిగ్గా తెలియవు. మై కిడ్స్ మ ¯స్ట బి వెయిటింగ్ ఫర్ మి... విల్ యు ప్లీజ్ హెల్ప్ మీ టు రీచ్ హోమ్ క్విక్లీ?"

అతనేం మాట్లాడలేదు ఒక్క క్షణం.

భయాందోళనలతో చెమటలు కక్కుతూ చీర కొంగుని భుజాల చుట్టూ కప్పుకుని గువ్వలా ఒదిగి కూర్చున్న జయని ఒకసారి నఖశిఖ పర్యంతం చూశా డదోలా. ఆ తర్వాత రేడియో పక్కగా అమర్చిన మైక్ వంటి దాన్ని తీ °స ఏదో అన్నాడు కారు స్టార్టు చేస్తూ.

అతనెవరితో మాట్లాడుతున్నాడా అని తెల్లబోయింది జయ.

'అయిపోయింది! అతను తనవా ళ్ళెవరికో రమ్మని చెప్తున్నట్లున్నాడు. ఈ పూట నా జీవితం సరి!' భయంతో, దుఃఖంతో వెన్ను జలదరించింది జయకి.

ఇంతలో అతను 'యూనివర్సిటీ కాంప ¯స ఎక్కడ లొకేట్ చేయబడింది' అని మౌత్ పీ ¯సలో అడగడం విని, అతను °సిటీ టాక్సీ సెంటర్ ఆఫీ ¯సకి వైర్లె ¯స ద్వారా తా వెళ్ళాల్సిన రోడ్డు, వివరాలు అడుగుతున్నాడని గ్రహించింది జయ. అప్పటివరకూ పీడిస్తున్న భయాందోళనలు తొలగిపోయాయి జయలో. కనిపించని ఆ భగవంతుడికి శతకోటి నమస్కారాలు చే °సింది సంతోషంతో.

కళ్ళు చెమర్చగా అతని వంకా, రోడ్లవంకా, విండోలోంచి చూస్తూ అలాగే కూర్చుంది- 'అదిగో ...కెనాల్' అనుకుంటూ.

అతనింకా ఒక చేత్తో మౌత్ పీ ¯సని పట్టుకుని అందులోంచి వస్తున్న డైరెక్షన్ల ప్రకారం రెండవ చేత్తో కారుని జాగ్రత్తగా నడుపుతూ చివరకి జయవా ళ్ళుంటున్న ఎవెన్యూలోకి తిప్పాడు కారుని.

తమ ఎవెన్యూలోకి వచ్చామని చుట్టూ ఉన్న పరిసరాలనీ, బిల్డింగులనీ గుర్తు పట్టిన జయ విండోలోంచి తమ ఫ్లాట్ ఉన్న బిల్డింగ్ చూపించి అక్క డాపమని చెప్పింది. అతను సరిగా అక్కడ ఆపాడు కారుని అతి నెమ్మదిగా.

తలుపు తీసుకుని దిగి అతని కివ్వాల్సిన డబ్బిచ్చి అతనితో ఇలా అన్నది జయ:

"నన్నింత అర్ధరాత్రివేళ జాగ్రత్తగా ఇల్లు చేర్చినందుకు నీ సహాయం ఈ జన్మలో మరిచిపోలేను. ఆ భగవంతుడే నీ రూపంలో వచ్చాడు. థాంక్ యూ! థాంక్ యూ వెరీ మచ్!"

కళ్ళనిండా నీళ్ళతో చేతులు రెండూ జోడించి నమస్కరిస్తూ నిలబడ్డ జయని చూస్తూ చిరునవ్వు నవ్వా డతను.

"డోంట్ మెన్షనిట్, మేడమ్! బీయింగ్ ఎ హ్యూమన్ ఇట్స్ మై డ్యూటీ టు హెల్ప్ ది అదర్ హ్యూమన్స్. నథింగ్ గ్రేట్ ఇనిట్. గుడ్ నైట్!" అని చేయెత్తి విష్ చేస్తూ టాక్సీని వెనక్కి తిప్పాడు.*

